# సంపాదకీయం

గురువారం 08-02-2024

## గత పాలకుల పాపాలను ఎండగట్టాల్సిందే!

వేసవి ప్రారంభానికి సూచికగా శివరాత్రికి ముందే సూరీడు మెల్లగా వేడెక్కుతున్నాడు. ఎండలు బాబోయ్ అనేలా సూర్యగమనం మొదలయ్యింది. ఇక ఈయేడు కూడా ఎండలు మండించనున్నాయి. ఇదే క్రమంలో ఎన్నికల వేడి కూడా అంటుకుంటోంది. ఏప్రిల్‌లో ఎండలు సుర్రుమనేనాటికి ఎన్నికల వేడి కూడా తారా స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. తాజాగా తెలంగాణలో ఈ వేడి మరింత రాజుకునే అవకాశం ఉంది. ఓ వైపు పార్లమెంట్ ఎన్నికలకు ముందే తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయిన్పటికీ, ఇప్పటికే శ్వేతపత్రాలతో గత కెసిఆర్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగట్టింది. ఇప్పుడు మరోమారు కాళేశ్వరం సహా అనేక ప్రాజెక్టుల్లో అవినీతి, ధరణి వంటి సమస్యలను ప్రస్తావించడం ద్వారా బిఆర్‌ఎస్‌ను ఎండగట్టడానికి సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో కృష్ణాప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడంపై ఎదురుదాడికి బిఆర్‌ఎస సిద్ధం అవుతోంది. దీంతో ఈ సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి. కెసిఆర్ అసెంబ్లీకి హాజరవుతారని అంటున్నారు. విపక్షం రేవంత్‌ను రెచ్చగొట్టి ట్రాప్‌లో పడేయాలని చూస్తుంది. అలాంటి ట్రాప్‌లో పడకుండా రేవంత్ రెడ్డి హుందాగా ఉండాలి. ఎందుకంటే రెచ్చగొట్టి రెచ్చిపోయేలా మాట్లాడించేలా చేస్తారని గుర్తించాలి. అయితే ఎన్నికల సమయంలో ఎలాంటి భాష వాడినా, ఎలాంటి విమర్శలు చేసినా చెల్లుతుంది. అధికారంలోకి వచ్చినందున సిఎం రేవంత్ రెడ్డి భాష విషయంలో సంయమనం పాటించాల్సిందే. హుందాగా ఉండాల్సిందే. మాటలను కూడా పరుషంగా వాడినా..అందులో అసభ్యత లేకుండా చూసుకోవాలి. రేవంత్ రెడ్డి రెండు నెలల పాటు సంయమనంగా ఉండగలిగారు. కానీ ఇప్పుడు ఆయన కొద్దగా మాటలతో కట్టు తప్పుతున్నారు. దారుణమైన భాషతో కేసీఆర్ పై ,బీఆర్‌ఎస్ పై విరుచుకపడుతున్నారు. ఆ భాష గతంలో కేసీఆర్ వాడిందేనని సమర్థించుకుంటున్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రజల ముందుంచాలి. తప్పు ఎవరిది ఒప్పు ఎవరిది అనేది.. నిజాలన్నీ ప్రజల ముందు పెడితే అర్థం చేసుకుంటారు. అందుకు అసెంబ్లీని వేదికగా చేసుకోవాలి. ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ పునర్ నిర్మాణ సభలోనూ రేవంత్ రెడ్డి మాటలు తూలారు. ప్రభుత్వాన్ని పడగొడతామని మాట్లాడున్నారని వారిని పండబెట్టి తొక్కుతామని కట్టేసికొడతామని హెచ్చరికలు జారీ చేశారు. అయితే రెచ్చగొట్టేందుకు బిఆర్‌ఎస్ సిద్ధంగా ఉంది. వారి ట్రాప్‌లో పడి రెచ్చిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎంగా రేంవత్ రెడ్డిపై ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది ఎప్పుడూ ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికే ప్రయత్నిస్తుంది. కెసిఆర్ అధికారంలో ఉండగా ప్రతిపక్షాలకు మాట్లాడనిచ్చే అవకాశం ఇవ్వలేదు. అసెంబ్లీలో ఏది మాట్లాడినా మైక్ ఇవ్వలేదు. ఇప్పుడు స్వేచ్ఛ ఇచ్చారు గనక బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చాన్స్ వస్తే వదులుకోరని అందరికీ తెలుసు. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన పని సీఎం మీదనే ఉంటుంది. కానీ మాటలు జారడం వల్ల ప్రతిపక్షానికి దొరికిపోతారు. విలువల పతనం కొనసాగుతుందన్న ఆందోళన ప్రజాస్వామ్య వాదుల్లో వినిపిస్తోంది. ముఖ్యమంత్రి స్థానానికి ఓ గౌరవం ఉంటుంది. దాన్ని కాపాడాల్సిన బాధ్యత.. ఆ సీటులో కూర్చున్న వారికే ఉంటుంది. నాడు కేసీఆర్ అలా చేశారని ఈ రోజు రేవంత్ రెడ్డి అంతకు మించి చేస్తే..రేపు వచ్చే వాళ్లు మరింత దిగజారుస్తారు. అప్పుడు పోయేది ఆయా వ్యక్తుల పరువు కాదు.. సీఎం హోదా పరువని గుర్తించుకోవాలి. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు కక్ష సాధింపులకు పాల్పడతారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన అలాంటి కక్ష సాధింపులకు ఇంకా పాల్పడలేదు. అలాంటివేమీ ఉండవని ఆయన చెప్పారు. రెండు నెలలపాటు అలాగే పరిపాలనచేశారు. ఎందుకంటే కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎక్కువ. తెలంగాణలో కూడా అదే పరిస్థితి. కానీ రేవంత్ చాలా సున్నితంగా వ్యవహారాలను చక్కదిద్దుకుంటూ వెళ్తున్నారు. ఐఎఎస్,ఐపిఎస్, దిగువ స్థాయి పోలీసు అధికారుల పోస్టింగ్‌లు, పదోన్నతులు, భూముల వివాదాలు వంటి విషయంలో ఎక్కడా పార్టీ నేతల్ని కూడా నొప్పించకుండా.. అలాగని పైరవీలకు తలొగ్గకుండా పని చేసుకుంటూ పోతున్నారు. విధాన పరమైన నిర్ణయాల విషయాల్లో కూడా ఆయన తొందరపాటు ప్రదర్శించడం లేదు. పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలిస్తున్నారు. నిధుల అందుబాటును బట్టి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ లౌక్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను గవర్నర్ తమిళిసై అంగీకరించేలా చేయడంలో ఆయన అంతులేని లౌక్యాన్ని ప్రదర్శించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గతంలో తమిళిసై ప్రభుత్వ ప్రతిపాదనలు అనేకం పెండింగ్‌లో పెట్టారు. ఎంఎల్‌సిలుగా ప్రొ.కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎంపిక సులభమయ్యేలా సఫలీకృతమయ్యారు. తర్వాత కోర్టు స్టేటస్ కో విధించింది. అది వేరే విషయం. కేంద్రంతో కూడా ఘర్షణ పూరిత వైఖరి కాకుండా సయోధ్యతో వ్యవహరిస్తూ మెహదీపట్నంలో ప్రధాన సమస్యగా ఉన్న స్కైవాక్ నిర్మాణానికి ప్రధాన ఆటంకంగా ఉన్న రక్షణ శాఖ భూములను అప్పగించేలా చేయడంలో విజయ వంతమయ్యారు. మెట్రో రెండో దశ విస్తరణ లోనూ ఆయన రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేయలేదు. లోక్‌సభ ఎన్నికలు జరిగే ఏప్రిల్‌లోపు, ఎన్నికల కోడ్ వచ్చేలోపు మరికొన్ని హామీలు అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసం పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో గత ప్రభుత్వ తప్పిదాలను కూడా ఎండగట్టాల్సిందే. అప్పుల పైనా నిలదీయాల్సిందే. అందుకు తగు విధంగా సన్నద్ధం కావాలి. విపక్షాన్ని దోషిగా నిలబెట్టాల్సిందే. తెలంగాణను అభివృద్ధి చేశామన్న ముసుగులో అప్పులు చేసిన బిఆర్‌ఎస్‌ను ప్రజలముందు దోషిగా నిలబెట్టే క్రమంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు సమిష్టిగా పోరాడాలి.

# వెలుగు విలువ తెలియాలంటే చీకటి అనుభవం తెలియాలి...

**2028లో ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారు....**
**పోచారం శ్రీనివాస రెడ్డి.స్పీకర్ గెలవరనే చరిత్రను అందరి సహకారంతో తిరగరాశాం....పోచారం భాస్కర్ రెడ్డి...**
**పార్టీ తరుపున ఎంపీ అభ్యర్థిగా పోచారం భాస్కర్ రెడ్డి నిలబడితే భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి... పోచారం సురేందర్ రెడ్డి...**





బాన్సువాడ /కోటగిరి,ఫిబ్రవరి 07( లోకం తీరు):-కెసిఅర్ వెలుగు పరిపాలన విలువ తెలియాలంటే కాంగ్రెస్ చీకటి పాలన తెలియాలని మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధ వారం బాన్సువాడ పట్టణం,కొల్లూరు రోడ్డులోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్య కర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్ల పదవి విరమణ సందర్భంగా వారిరువురినీ ఆయన ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో పోలైన ఓట్లలో కేవలం1.8 శాతం తక్కువ తేడాతో రాష్ట్రంలో అధికారం కోల్పోయాం.కాంగ్రెస్ పార్టీకి 92 లక్షల ఓట్లు వస్తే,బీఆర్ఎస్ పార్టీకి 87 లక్షలు ఓట్లు వచ్చాయి.14 స్థానాలలో స్వల్ప మెజారిటీ తో ఓడిపోయాం.20 మంది సిట్టింగ్ ఎమ్మెల్యే లను మారిస్తే సరిపోయేది.రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం మనది కాకపోయినా,నేను బాన్సువాడ ప్రజలు ఎన్నుకున్న స్థానిక శాసనసభ్యుడిని అన్నారు.కష్టపడి గెలిపించిన నాయకులకు,కార్యకర్తలు, ప్రజలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకుడు సిగ్గు లేకుండా బాన్సువాడ నియోజకవర్గంలో తిరుగుతున్నాడు.ఆయన ఎమ్మెల్యేగా మూడు సార్లు ఉండి స్వంత ఊరిలో పేదలకు ఒక్క ఇల్లు కట్ట లేదు.ఆయన స్వంత ఇంటి ముందు ఉన్న ప్రభుత్వ స్కూల్ భవనం పడిపోతున్నా నిర్మించ లేదు.అధికారంలో ఉన్నప్పుడు నేను ఎవ్వరిపై వ్యక్తిగతంగా కక్ష సాదించలేదు.మా మండల, గ్రామాల నాయకులకు కూడా అలా చేయమని చెప్పలేదు.నేను కక్ష సాదిస్తే ఎవ్వరు మిగిలే వారు కాదు.నేను అలాంటి వాడిని కాదు.నా మనస్సు అలాంటిది కాదురాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వారికి హుందాతనం ఉండాలి.మేము కూడా 39 మంది శాసనసభ్యులం ఉన్నాం.ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రూ.2 లక్షల రుణ మాఫీ చేయం డి.రైతుబంధు రూ.15,000 ఇస్తామన్నారు ఇంత వరకు పాత ప్రకారం కూడా రాలేదు.జహీరా బాద్ ఎంపీ అభ్యర్థిని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయి స్తారు.జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపును బాన్సువాడ నియోజక వర్గమే నిర్ణయిస్తుంది. నిజాంసాగర్ నీటి విడుదల విడతల వారిగా జరుగుతుంది.ఎకరం కూడా ఎండి పోకుండా నీటిని విడుదల చేస్తాం.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన తిరిగి మిమ్మల్ని సర్పంచ్ లుగా గెలిపిస్తాను.ప్రతి గ్రామంలో చేసిన అభివృద్ధి ని ప్రజలకు అందరికీ చెప్పి ఓట్లు అడుగు తాను. మీ కృషితో నేను ఎమ్మెల్యేగా గెలిచాను.ఇప్పుడు కష్టపడి మిమ్మల్ని అందరినీ సర్పంచ్ లుగా గెలిపి స్తాను.బాన్సువాడ నియోజక వర్గం అభివృద్ధిలో నిండు కుండలా ఉన్నది.నియోజక వర్గ ప్రజలకు రోజు అందుబాటులో ఉండి మీ కష్ట సుఖాలలో తోడుగా ఉంటాననీ అన్నారు.పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... పోచారం ఓడిపోతారని బెట్టింగ్ లు కట్టారు.కానీ దేవుడి ఆశిర్వాదం,మీ కష్టంతో విజయం సాదిం చాం.పోచారం శ్రీనివాస రెడ్డిని గెలిపించిన మీ అందరికీ పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేశారు.23,464 ఓట్ల మెజారిటీ వచ్చింది.ఇది మామూలు విషయం కాదు.ఇందులో మీ కృషి ఉన్నది.మా నాయకులు,కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే వీపులు పలుగుతాయి.పోచారం శ్రీనివాస రెడ్డి 2004 నుండి 2014 వరకు అధికారంలో లేరు. మనకు ప్రతిపక్షం కొత్తకాదు.అందరూ ధైర్యంగా ఉండండి.మీకు ఎల్లవేళలా నేను అండగా ఉంటా ననీ.తెలంగాణ తెచ్చి,పది సం.లు ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ ని రేవంత్ రెడ్డి రండ అనడం కరక్ట్ కాదన్నారు.ఏ ఎన్నికలలో అయినా స్థానికుడి నే బాన్సువాడ ప్రజలు గెలిపిస్తారనీ తెలిపారు. పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... బాన్సువాడ నియోజకవర్గంలో గత పది సం.లాలో అభివృద్ధి సంక్షేమం జరిగిందని.జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి విజయం బాన్సువాడ నియోజకవర్గం నిర్ణయిస్తుందన్నారు.ఎంపీ అభ్యర్థిగా భాస్కర్ రెడ్డి నిలబడితే మనమందరం కష్టపడి భారీ మెజారిటీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో నిజామాబాద్ జిల్లా డిసిసి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,జిల్లా రైతుబంధు అధ్యక్షుడు్డి,జిల్లా బంజారా సేవా సమితి అధ్యక్షులు బద్యా నాయక్,బాన్సువాడ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పోచారం సురేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల కన్వినర్లు,ఆయా గ్రామాల బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..?

## సర్కార్ బడులలో సౌకర్యాలు నిల్. మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ నాయకుల డిమాండ్.



బాన్సువాడ/కోటగిరిఫిబ్రవరి 7(లోకం తీరు):-సర్కార్ బడులలో ప్రమాదం జరిగితేనే అధికారుల స్పందిస్తారా అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ కాలనిలో గల శిథిలా వ్యవస్థకు చేరిన ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించారు, ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ.... తాసిల్దార్ కార్యాలయానికి కూత వేట దూరంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలా వ్యవస్థకు చేరుకున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ఎక్కువగా తరగతి గదులు సరిపోక శిథిలా వ్యవస్థకు చేరుకున్న 1981లో నిర్మించిన పురాతన మహిళా మండలి భవనంలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థకు తొత్తుగా పనిచేయడంతో రాష్ట్రంలో ఉన్న 26 వేల సర్కారు బడులలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం విఫలమయ్యారని ఆయన అన్నారు. కొత్తగా కొలువు ధీరిన ప్రభుత్వం అయినా ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోని మౌలిక సదుపాయాలు కల్పించి పేద మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైనా విద్యను అందించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రమాదాలు జరిగేంత వరకు వేచి చూడకుండా రాష్ట్రంలో శిథిల వ్యవస్థకు చేరిన పాఠశాలల్లోని తరగతులను కూల్చివేసి వేసి వాటి స్థానాలలో కొత్త తరగతి గదిలో నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జడ్పీ హైస్కూల్లోని విద్యార్థులకు అందిస్తున్న మిడ్ డే మీల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఐ నాయకులు ఓమయ్య, దుబాస్ రాములు, విఠల్ గౌడ్, నల్ల గంగాధర్, బర్ల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో రౌడీ ఇజం పనికి రాదు...

**సిద్దిపేట ను చీప్ గా మాట్లాడే చిల్లర గాళ్ళను సహించదు..**
**ప్రశాంతంగా ఉండే సిద్దిపేట లో ఫ్యాక్షనిస్ట్ లా ప్రవర్తిస్తానంటే కుదరదు...**
**ఎన్నికల్లో పోటీ చేయి.. గెలువు కానీ ఈ గెలుపుకు కయ్యం పెట్టుకునే రాజకీయాలు బంద్ చేయి...**
**హరీష్ రావు ప్రొగ్రెస్ షీట్ ను నీ రౌడీ షీట్ చెరిపేయలేదు...**
**- పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా...**
**హరీష్ రావు ఇంటి మీదకే దాడి కి వస్తా అని హెచ్చరిస్తున్నావా...**
**రాజకీయం చేస్తున్నావా రౌడీ ఇజం చేస్తున్నావా...**
**మైనంపల్లి హనుమంతరావు బ్రాండ్ కాదు పెద్ద గుండా...**
**బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట నాయకులు హెచ్చరిక..**




సిద్దిపేట,ఫిబ్రవరి 07(లోకంతీరు):మైనంపల్లి అంటేనే ఒక బ్రాండ్ అని గొప్పలు చెప్పుకుంటున్న హనుమంతరావు వాస్తవానికి ఒక పెద్ద గుండా అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి మెరుగు మహేష్, రెడ్డి ప్రభాకర్ రెడ్డిలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మైనంపల్లి ఏ హోదాలో సిద్దిపేటలో పర్యటించారని అతనికి ఎలాంటి పదవులు లేవన్నారు. మైనంపల్లి హనుమంతరావు ఒక పెద్ద గుండా కాబట్టే మల్కాజిగిరి లో ప్రజలు కరువు కాల్చి వాత పెట్టారని అది గుర్తుంచుకోవాలని తెలిపారు... రాజకీయాల్లో రౌడీ ఇజం పనికి రాదన్నారు... సిద్దిపేట చీప్ గా మాట్లాడే చిల్లర గాళ్ళను సహించదని .. ప్రశాంతంగా ఉండే సిద్దిపేట లో ఫ్యాక్షనిస్ట్ లా ప్రవర్తిస్తానంటే ఇక్కడ్ కుదరదని హెచ్చరించారు.. ఎన్నికల్లో పోటీ చేయి.. గెలువు కానీ ఈ గెలికి కయ్యం పెట్టుకునే రాజకీయాలు బంద్ చేయన్నారు... నీ దగ్గర డబ్బులు ఉంటె ఉండనివ్వు.. హరీష్ రావు కు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని నీ డబ్బులతో కొనలేవు..హరీష్ రావు గారి ప్రొగ్రెస్ షీట్ ను నీ రౌడీ షీట్ ఎన్నటికీ చెరిపేయలేదని చెప్పారు.... ప్రశాంతంగా ఉన్న హరీష్ రావు నియోజకవర్గానికి కిరాయి మనుషులతో వచ్చిన మైనం పల్లి అనే కాంగ్రెస్ నేత పిల్లి శాపాలు పెట్టి పోయారు.పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా... అప్పుడు కాళ్లు మొక్కిన చేతులతో కత్తులు దూస్తున్నాడు.. హరీష్ రావు గారి ఇంటి మీదకే దాడి కి వస్తా అని హెచ్చరిస్తున్నావా... రాజకీయం చేస్తున్నావా రౌడీ ఇజం చేస్తున్నావా అని తీవ్రంగా మండిపడ్డారు... మంగళవారం నాడు అసలు సిద్దిపేటకు ఎందుకు వచ్చారు ఎందుకు వెళ్లారో కాంగ్రెస్ పార్టీ నాయకులకే తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. క్రమశిక్షణకు మారుపేరు బిఆర్ఎస్ పార్టీ అని, మీలాగా గుండాయిజం చేసే నాయకులము కాదని మండిపడ్డారు. ప్రభుత్వం తరఫున వస్తే సిద్దిపేటలో అభివృద్ధికి నిధులు కేటాయిస్తారేమో అనుకున్నామని అవేమీ చెప్పకుండానే వ్యక్తిగత విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని చెప్పారు. నిత్యం 18 గంటలు ప్రజల క్షేత్రంలో తిరిగే గొప్ప నాయకుడు హరీశ్ రావు అని, ఆయన చేస్తున్న అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసునన్నారు. హరీశ్ రావుపై వ్యాఖ్యలు చేస్తే, తానేదో పెద్ద నాయకుడిని అవుతానని ఆలోచించడం అవివేకమని తెలిపారు. మరోసారి మా నాయకుడు హరీశ్ రావు పై వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే సహించే లేదని, మళ్లీ ఇలాంటి వాఖ్యలు చేసేముందు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే హరీశ్ రావు పై దాడి చేస్తానని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వాస్తవానికి గత పదేళ్ళలో మీ నాయకులు, కార్యకర్తలపై మేము దాడులు చేశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్ గుండా మైనంపల్లి హనుమంతరావు సిద్దిపేటకు వచ్చి ఇక్కడ అభద్రత భావాన్ని కల్పించేలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అనాలోచిత, అవాస్తవ మాటలు కూడా మాట్లాడారని మండిపడ్డారు. కేటీఆర్ కు ఏమి తెలియదని అన్నప్పుడు గతంలో కేటీఆర్ కాలు ఎందుకు మొక్కవంటూ ప్రశ్నించారు. నిన్న జరిగిన సమావేశం ఒక కామెడీ షో లాగా ఉందని ఎద్దేవా చేశారు. హనుమంతరావు బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడదని తెలిపారు. నిన్న జరిగిన సమావేశంలో భాగంగా రహదారిపై ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఫుట్బాల్ కోచ్ అక్బర్ నవాబ్ పై దాడి చేయడం పిరికిపంద చర్యగా భావిస్తున్నట్టు చెప్పారు. ఓసారి ఇలాంటి దాడులకు పాల్పడితే మాకు కూడా ప్రతి దాడులు చేయడం సులువేనని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ వజీర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోయిజ్, అక్బర్ నవాబ్, రెబల్ రమేష్, రజనీకాంత్ రెడ్డి, పెర్క మధు, శ్యామ్ యాదవ్, మహేష్, రాజు, స్వామి, సాయిచరణ్ గౌడ్, షాదుల్ తను పాల్గొన్నారు.

## బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రామా బాయ్ అంబేద్కర్ 126 జయంతి వేడుకలు..



బాల్కొండ ,ఫిబ్రవరి 07 (లోకంతీరు ) :బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చిన్నయ్య మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ చేసిన త్యాగాలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు అవగాహన కల్పించాలి..




భీంగల్ ,ఫిబ్రవరి 07(లోకం తీరు):పట్టణంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ మండల కన్వీనర్ ఎం. నరసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కిడ్నాపర్స్ బడి బయటి పిల్లలను, బడి పిల్లలను ఎత్తుకెళ్తున్న సంఘటనలు మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. ప్రతి ఒక్క పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు తగు సూచనలు చెప్పాలని అన్నారు. కిడ్నాపర్స్ ఎన్నో మారు వేషాల్లో వస్తున్నారన్నారు. చిన్న చిన్న పిల్లలు చాకొలేట్ కు ఆశ పడి కిడ్నాపర్స్ దగ్గరికి వెళ్లే అవకాశాలు ఎక్కువ కాబట్టి పదే పదే చిన్న పిల్లలకు చెప్తూ ఉండాలని అన్నారు.అదే విధంగా పిల్లలను వారి యొక్క తల్లిదండ్రులు వస్తేనే బయటికి పంపాలని అన్నారు.స్కూల్ టైం లో విద్యార్థులు బయటకు వెళ్ళకూడదని, బయటకు వెళ్లిన సమయంలో విద్యార్థులకు ఏదైనా జరిగితే స్కూల్ యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుంది కాబట్టి కిడ్నాప్ లు జరగకుండా విద్యార్థులకు అవేరెనెస్ ఇస్తూ ఉండాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులకు ఎవరైనా సైగలు చేసిన, చాకొలేట్ ఇస్తామని, కూల్ డ్రింక్స్ ఇస్తామని, ఐస్క్రీమ్ లు ఇస్తామని పిలిస్తే విద్యార్థులు వెళ్ళకూడదని విద్యార్థులను కోరారు.పట్టణం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తప్పకుండ అప్రమత్తంగా ఉండాలని పి డి ఎస్ యూ గా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కార్తీక్, మణి, కృష్ణ, మహేందర్ పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత


కామారెడ్డి జిల్లా ప్రతినిధి (లోకం తీరు ఫిబ్రవరి 7) కామారెడ్డి పట్టణంలో మంగళవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 22.40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. రాజీవ్ నగర్ కు చెందిన రేవూరి ప్రభాకర్ వద్ద 9.15 క్వింటాళ్ల, జెపియన్ రోడ్లు కోడి ప్యాక శ్రీనివాస్ వద్ద 2.25 క్వింటాళ్లు, కిష్టమ్మ గుడి సమీపంలో మమ్మద్ అజీజ్ వద్ద 11 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్ఓ మల్లికార్జున బాబు, డిప్యూటీ తాసిల్దార్ కిష్టయ్య ఆధ్వర్యంలో బుధవారం పంచనామ నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రెవిన్యూ అధికారులు పేర్కొన్నారు.



# సినిమా తీరు

## సౌత్ స్టార్ విలన్.. సక్సెస్ సీక్రెట్ అదేనా..?

సినిమాల్లో హీరోలను గుర్తు పెట్టుకున్నంతగా విలన్ లను గుర్తుపెట్టుకోరు.. ఒకప్పుడు తెలుగు సినిమాల్లో విలన్లంటే ప్రత్యేకంగా నటులు ఉండేవారు. అయితే ఈమధ్య ట్రెండ్ మారింది హీరోలు, కమెడియన్లు కూడా విలన్ లుగా చేస్తున్నారు. అయితే వీరిలో విలన్ గా ముఖ్యంగా సౌత్ సినిమాల్లో తనకంటూ ప్రత్యేక క్రేజ్ ఏర్పరచుకున్నారు ముఖేష్ రుషి. 1994 లో బాలకృష్ణ హీరోగా చేసిన గాండీవం సినిమా నుంచి తెలుగులో ఆయన ప్రతి



నాయకుడు పాత్రలు చేస్తూనే ఉన్నారు. తెలుగులో ముఖేష్ రుషి విలన్ గా చేసిన అన్ని సినిమాలు ప్రేక్షకులను అలరించాయి. తనదైన విలనిజం తో ఎలాంటి పాత్ర అయినా మన స్టార్స్ కి ఢీ అంటే ఢీ అనేలా చేస్తూ వచ్చారు ముఖేష్ రుషి. ఐతే సౌత్ లో ఆయన ఈ రేంజ్ సక్సెస్ అందుకోవడానికి తన టైం పంచ్యువాలిటీనే కారణమని ఆయన అంటున్నారు. రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తెలుగు, తమిళ భాషల్లో విలన్ గా తనకంటూ ప్రత్యేక స్థానం ఇచ్చిన ఆడియన్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. సినిమా షూటింగ్ విషయంలో కచ్చితమైన టైం ని పాటిస్తా.. అదే నన్ను సక్సెస్ వైపు నడిపించిందని అన్నారు ముఖేష్ రుషి. తన కన్నా ముందు విలన్ గా నటించిన వారు కొందరు సమయపాలన పాటించే వారు కాదని అందరు అంటుంటారు. అయితే తాను అలా మాట రాకుండా జాగ్రత్త పడాలని అనుకున్నా అందుకే ఇక్కడ విలన్ గా సూపర్ క్లిక్ అయ్యానని అంటున్నారు ముఖేష్ రుషి. అయితే ఆయన లగాన్ సినిమా ఆఫర్ ను వదులుకున్న విషయాన్ని ప్రస్తావించారు. అమీర్ ఖాన్ తో చేసిన సర్ఫరోష్ సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమాలో నటించిన తనను లగాన్ లో కూడా తీసుకోవాలని అనుకున్నారు. అమీర్ పిలిచి కథ చెప్పారు. తనకు బాగా నచ్చింది. అయితే ఆ సినిమాకు నెలల కొద్దీ డేట్స్ ఇవ్వాలని చెప్పగా అప్పటికే కొన్ని సౌత్ సినిమాలను సైన్ చేసిన తాను విషయాన్ని అమీర్ కి చెప్పడంతో ఆయన ఓకే అన్నారని వెల్లడించారు. టాలీవుడ్ స్టార్స్ అందరి సినిమాల్లో విలన్ గా నటించి మెప్పించారు ముఖేష్ రుషి. ఆయన నటించిన నరసింహ నాయుడు, ఇంద్ర, ఒక్కడు, సిం హాద్రి, జల్సా సినిమాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. లగాన్ సినిమాకు కూడా డేట్స్ అడ్జెస్ట్ చేస్తే ఆయన కెరీర్ ఎలా ఉండేదో కానీ ఆ సినిమా మిస్సైనా సరే సౌత్ లో స్టార్ విలన్ గా తనదైన ప్రస్థానం కొనసాగించారు ముఖేష్ రుషి.

## వయసు తగ్గిస్తున్న తలైవా..


లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం సౌత్ లో స్టార్ డైరెక్టర్ గా తనదైన బ్రాండ్ ఇమేజ్ తో దూసుకుపోతున్నాడు. మాఫియా బ్యాక్ డ్రాప్ కథలని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తున్నారు. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ క్రియేట్ చేసి అందులో కథలని తెరకెక్కిస్తూ వస్తున్నారు. ఒక కథతో మరో కథకి ఎక్కడో ఒక చోట లీడ్ ఉండేలా చేస్తున్నాడు. అందుకే అతని సినిమాల పట్ల ఆడియన్స్ లో ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. లియో సినిమా కంటెంట్ పరంగా అంతగా మెప్పించకపోయిన కూడా కమర్షియల్ గా సక్సెస్ అయ్యింది. అయితే నెక్స్ట్ సినిమాల విషయంలో పొరపాట్లు చేయకుండా ఉండటానికి లియో లోకేష్ కి ఒక ఎగ్జాంపుల్ గా ఉపయోగపడుతుందని చెప్పొచ్చు. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ సూపర్ స్టార్ రజినీకాంత్ తో సినిమా చేయడానికి సిద్ధం అవుతున్నాడు. రజినికాంత్ 171 వ చిత్రంగా ఈ మూవీ తెరకెక్కనుంది. ంశ్రీబనీ ఖీవజీట - యానిమల్ పై సందీప్ ఏడేళ్ల కొడుకు రియాక్షన్ ఏంటంటే..! ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. మాఫియా బ్యాక్ డ్రాప్ కథతో లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ మూవీ గురించి ఇంటరెస్టింగ్ న్యూస్ ఒకటి బయటకొచ్చింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ రజినీకాంత్ 25 ఏళ్ళ యువకుడిగా కనిపిస్తాడట. దానికోసం డీఏజినింగ్ టెక్నాలజీని లోకేష్ వాడబోతున్నట్లు ప్రచారం నడుస్తోంది. డీఏజినింగ్ టెక్నాలజీ టెక్నాలజీని ఆచార్య సినిమాలో ఫ్లాష్ బ్యాక్ లో మెగాస్టార్ చిరంజీవిని యంగ్ లుక్ లో చూపించడానికి ఉపయోగించారు. అయితే ఆ లుక్ ఆడియన్స్ కి అంతగా నచ్చలేదు. విడుదలై 2 చిత్రంలో విజయ్ సేతుపతిని యంగ్ లుక్ లో చూపించడానికి ఉపయోగించారు. అలాగే ఇండియన్ 2లో కమల్ హాసన్ పాత్ర కోసం కూడా ఈ డీఏజినింగ్ టెక్నాలజీని శంకర్ ఉపయోగించారు. ంశ్రీబనీ ఖీవజీట - తెలియకుండానే బన్నీతో ఖీఖీఖీ ప్లాన్ చేసిన సుక్కు..! ఉ రాయి సినిమాలో విజయ్ ని యంగ్ గా చూపించడం కోసం వెంకట్ ప్రభు ఈ టెక్నాలజీ వాడారు. ఇప్పుడు లోకేష్ కనగరాజ్ కూడా సూపర్ స్టార్ రజినీకాంత్ ని 25 ఏళ్ళ యువకుడిగా చూపించడం కోసం ఈ డీఏజినింగ్ టెక్నాలజీని వాడబోతున్నట్లు తెలుస్తోంది.

### అందానికే మరో అందం....



## మెగా ప్రిన్స్ మట్కా మీదే ఫ్యాన్స్ ఆశలన్నీ..!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాల్లో ఒకటి బాలీవుడ్ మేకర్ శక్తి సింగ్ డైరెక్షన్ లో వస్తున్న ఆపరేషన్ వాలెంటైన్ కాగా మరొకటి కరుణ కుమార్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న మట్కా ఒకటి. ఎయిర్ ఫోర్స్ బ్యాక్ డ్రాప్ లో పాన్ ఇండియా మూవీగా వస్తున్న ఆపరేషన్ వాలెంటైన్ సినిమాపై నార్త్ లో మంచి బజ్ ఉంది కానీ తెలుగు లో పెద్దగా లేదు. అయితే కొన్ని సినిమాలు కంటెంట్ బేస్ మీద ఆడియన్స్ ని అలరిస్తాయి. అలానే ఆపరేషన్ వాలెంటైన్ సినిమా రిలీజ్ అయ్యాక తెలుగులో ఎక్కువ చర్చ జరుగుతుందని అంటున్నారు. ఆపరేషన్ వాలెంటైన్ మీద కన్నా మెగా ఫ్యాన్స్ అంతా కూడా వరుణ్ తేజ్ చేస్తున్న మట్కా మీదే ఎక్కువ గురి పెట్టుకుని ఉన్నారు. మట్కా సినిమా ను వీరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కథ 1950, 80 ల మధ్య జరుగుతుందని తెలుస్తుంది. పలాస సినిమాతో డైరెక్టర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న కరుణ కుమార్ ఈ సినిమాను భారీగా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. వరుణ్ తేజ్ మట్కా సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుంది. ఆపరేషన్ వాలెంటైన్ తో వరుణ్ తేజ్ కి బాలీవుడ్ మార్కెట్ ఓపెన్ అయితే మట్కాతో అక్కడ మరింత క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తున్నాడు. సౌత్ మాస్ సినిమాల మీద హిందీ ఆడియన్స్ స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. ఈ క్రమంలో మట్కా కూడా వారికి మంచి మాస్ మసాలా ఫీస్ట్ అందిస్తుందని అంటున్నారు. ఆపరేషన్ వాలెంటైన్ సినిమా మార్చి 1న రిలీజ్ లాక్ చేయగా




మట్కాని కూడా ఈ ఇయర్ ఎండింగ్ కల్లా రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. మరి వరుణ్ తేజ్ వరుసగా రెండు సినిమాలతో చేస్తున్న ఈ పాన్ ఇండియా అటెంప్ట్ ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి. కొందరు హీరోలకు పెళ్లి తర్వాత వారి ఇమేజ్ మారిపోతుంది. లావణ్య త్రిపాఠి పెళ్లితో వరుణ్ తేజ్ కెరీర్ బూస్ట్ అవుతుందా లేదా అన్నది చూడాలి. వరుణ్ తేజ్ మాత్రం ఓ పక్క సినిమా సినిమాకు డిఫరెంట్ అటెంప్ట్ చేస్తూనే ప్రేక్షకులను ఫ్యాన్స్ ని మెప్పించాలనే ప్రయత్నంలో కూడా ఉన్నాడు. ఆపరేషన్ వాలెంటైన్ క్లాస్ మూవీ కాగా మట్కా మాత్రం వరుణ్ తేజ్ కి మాస్ ఇమేజ్ తెచ్చేలా ఉందని చెప్పొచ్చు.




## ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తినండి చాలు!



మన శరీరంలో ఊపిరితిత్తులు చాలా ముఖ్యమైన అవయవాలు. ఇవి దెబ్బతింటే శ్వాస తీసుకోవడం చాలా కష్టమవడంతోపాటు అతి తక్కువ సమయంలో మనిషి మరణానికి దగ్గరవుతాడు. ఇలా జరగకుండా ఉండాలంటే వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇవి బాగుంటే చాలు.. శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తానికి ఆక్సిజన్ అందించడానికి పనిచేస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకుందాం. శరీరం నుంచి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించడానికి పనిచేస్తుంది కాబట్టి వీటిని ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఇందుకు సరైన ఆహారం తీసుకోవాలి. నీరు ఎక్కువగా తాగుతుండాలి. బ్రోకలీని ప్రతిరోజు తీసుకోవడంవల్ల ఊపిరితిత్తుల సమస్యలు తగ్గుతాయి. చలికాలంలో ఇది చాలామంచిది. అలాగే మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి. ఏవమ్మా.. అలాంటి చీర కట్టావు.. ఇది న్యాయమేనా? క్యారెట్ ఊపిరితిత్తులను బలంగా ఉంచుతుంది. ఇందులో విటమిన్ ఏ, సి ఉన్నాయి. అలాగే ప్రతిరోజు దానిమ్మ పండు తినడంవల్ల రక్తాన్ని పెంచి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఊపిరితిత్తులను శుభ్రంగా ఉంచుతుంది. పచ్చి బఠానీలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఇది శరీరంపై మెరుపును తేవడంతోపాటు అనేక వ్యాధులను తగ్గిస్తుందిఅధికం మొత్తంలో ఫైబర్ ఉండటంవల్ల జీర్ణ క్రియ సమర్థవంతంగా పనిచేస్తుంది. కాలేయ జీవక్రియ (మెటబాలిజం)ను నియంత్రిస్తుంది. దీనిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యానికి ఎంతో మంచివి. చాలామంది ఆరోగ్య నిపుణులు కాండాలను తినమని సిఫార్సు చేస్తుంటారు. ఎందుకంటే అవి అధిక స్థాయిలో పోషకాలను కలిగి ఉంటాయి. మన శరీరంలో ఊపిరితిత్తులు చాలా ముఖ్యమైన అవయవాలు. ఇవి దెబ్బతింటే శ్వాస తీసుకోవడం చాలా కష్టమవడంతోపాటు అతి తక్కువ సమయంలో మనిషి మరణానికి దగ్గరవుతాడు. ఇలా జరగకుండా ఉండాలంటే వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇవి బాగుంటే చాలు.. శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తానికి ఆక్సిజన్ అందించడానికి పనిచేస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకుందాం. శరీరం నుంచి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించడానికి పనిచేస్తుంది కాబట్టి వీటిని ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఇందుకు సరైన ఆహారం తీసుకోవాలి. నీరు ఎక్కువగా తాగుతుండాలి. బ్రోకలీని ప్రతిరోజు తీసుకోవడంవల్ల ఊపిరితిత్తుల సమస్యలు తగ్గుతాయి. చలికాలంలో ఇది చాలామంచిది. అలాగే మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.

## లవంగాలతో బోలెడు లాభాలు.. ఎన్ని రోగాలకు దివ్యౌషధమో తెలుసా!!

లవంగాలు ప్రతి ఇంట్లోనూ ఖచ్చితంగా ఉండే మసాలా దినుసు .మంచి రుచి, వాసన మాత్రమే కాదు బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి లవంగాలు. ముఖ్యంగా చలికాలంలో వచ్చే అనేక రోగాల బారి నుండి లవంగాలు మనలను కాపాడతాయి. అసలు లవంగాలు ఎన్ని రకాలుగా పనిచేస్తాయి? ఎన్ని అనారోగ్య సమస్యల నుంచి మనకు ఉపశమనం కలిగిస్తాయి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. శీతాకాలంలో చాలామంది జలుబుతో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు లవంగాల టీ తాగితే ఉపశమనం లభిస్తుంది. లవంగాలలో ఉండే యాంటీ మైక్రోబియల్, యాంటీసెప్టిక్ లక్షణాలు ఇన్ఫెక్షన్లు మన దగ్గరకు రాకుండా పోరాటం చేస్తాయి. ఇక శీతాకాలంలో చాలా మంది విపరీతమైన దగ్గుతో బాధపడుతూ ఉంటారు. పొడిదగ్గు, కఫంతో బాధపడే వారికి లవంగం చాలా బాగా పనిచేస్తుంది.ఇందులో ఉండే ఆంటీ ఆక్సిడెంట్ గుణాల వల్ల పొడిదగ్గు నయమవుతుంది. కఫం సమస్య బాగా తగ్గుతుంది. కేంద్రంపై సిద్ధరామయ్య వార్ రోజు లవంగం టీ తాగితే జీర్ణక్రియ సమస్యలు దరిచేరవు. భోజనం చేసిన గంట తర్వాత లవంగం టి తీసుకోవడం వల్ల ఎసిడిటీ, మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాలు శరీరంలోని టాక్సిన్లను తొలగించి చర్మం మృదువుగా ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. చాలామంది పంటినొప్పితో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు లవంగం టీ తాగడం వల్ల లేదా లవంగాలను నమలడం వల్ల పంటినొప్పి తగ్గడంతో పాటు నోటి దుర్వాసన కూడా దూరం అవుతుంది. లవంగాలలో యుజైనాల్ అనే తైలం ఉంటుంది. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులతో బాధపడేవారు రెగ్యులర్ గా లవంగాలను వాడడం వల్ల వారికి ఉపశమనం కలుగుతుంది. లవంగాలలో ఉండే యుజైనాల్ తైలం యాంటీసెప్టిక్ లా పనిచేసి పళ్ళ చిగుళ్ళను కాపాడుతుంది. పంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఏవమ్మా.. అలాంటి చీర కట్టావు.. ఇది న్యాయమేనా? లవంగాలు బ్లడ్ షుగర్ లెవెల్స్ ని బాగా కంట్రోల్ చేస్తాయని అధ్యయనాలు తేల్చాయి.

## ఇంగ్లండ్‌పై అద్భుత ప్రదర్శన.. కట్‌చేస్తే.. ప్రపంచ నెంబర్ వన్ బౌలర్‌గా బుమ్రా..

ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత జట్టు తలపడుతోంది. కాగా, తొలి రెండు మ్యాచ్‌ల్లో టీమిండియా తరపున జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు.దీంతో యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రా ఐసీసీ నుంచి అద్భుతమైన రిటర్న్ గిఫ్ట్ అందుకున్నాడు. ఐసీసీ విడుదల చేసిన కొత్త టెస్టు ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 ర్యాంక్ సాధించాడు.ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో బుమ్రా అద్భుత ప్రదర్శన చేశాడు. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లో 2 వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్లు తీసి మెరిశాడు.అదేవిధంగా విశాఖపట్నంలో జరిగిన రెండో



టెస్టు మ్యాచ్‌లో అద్భుత ఫామ్‌ను కొనసాగించిన బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు పడగొట్టగా, రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తీసి జట్టు విజయానికి సారథిగా నిలిచాడు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా అందుకున్నాడు.ఈ అద్భుతమైన ప్రదర్శనతో సద్వినియోగం చేసుకున్న బుమ్రా కొత్త టెస్టు ర్యాంకింగ్‌లో మూడు స్థానాలు ఎగబాకి 881 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. దీంతో మూడు రకాల క్రికెట్‌లలో అగ్రస్థానంలో నిలిచిన ప్రపంచంలోనే తొలి బౌలర్‌గా బుమ్రా నిలిచాడు.నిజానికి బుమ్రా టెస్టుల్లో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం ఇదే తొలిసారి. గతంలో వన్డేలు, టీ20ల్లో ఈ ఘనత సాధించాడు. దీంతో విరాట్ కోహ్లీ తర్వాత మూడు ఫార్మాట్లలో నెం.1 ర్యాంక్ సాధించిన రెండో ఆసియా ఆటగాడిగా బుమ్రా నిలిచాడు.బుమ్రా అద్భుతం..భారత పిచ్‌లు సాధారణంగా స్పిన్ బౌలర్లచే ఆధిపత్యం చెలాయిస్తాయి. కానీ బుమ్రా అందరినీ ఆశ్చర్యపరిచాడు. హైదరాబాద్, విశాఖపట్నంలలో విధ్వంసం సృష్టించాడు. ఈ ఆటగాడు కేవలం 4 ఇన్నింగ్స్‌ల్లోనే 15 వికెట్లు తీయగలిగాడు. విశాఖపట్నం టెస్టులో బ్యాటింగ్‌కు అనుకూలమైన వికెట్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు పడగొట్టాడు. ఈ అద్భుతమైన బౌలింగ్ ఆధారంగా, అతను రెండవ టెస్ట్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌ను గెలుచుకున్నాడు.జస్ప్రీత్ బుమ్రా టెస్టు కెరీర్ ఇప్పటివరకు అద్భుతంగా ఉంది. ఈ ఆటగాడు కేవలం 34 మ్యాచ్‌ల్లో 155 వికెట్లు తీశాడు. అతని బౌలింగ్ సగటు 20.19 మాత్రమే. జస్ప్రీత్ బుమ్రా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలో అన్ని చోట్లా టెస్టుల్లో అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే, అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, భారత పిచ్‌లలో కూడా ఈ ఆటగాడు కేవలం 6 మ్యాచ్‌లలో 29 వికెట్లు పడగొట్టాడు.

## వాషింగ్టన్ ఫ్రీడమ్ హెడ్‌కోచ్‌గా పాంటింగ్.. అమెరికా క్రికెట్‌ను మార్చేస్తాడా..?

అమెరికా టీ20లీగ్ రెండో సీజన్‌కు ముందు వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు కొత్త హెడ్‌కోచ్‌ను నియమించింది. ఊహించినట్టుగానే ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు రికీ పాంటింగ్ కు కోచింగ్ బాధ్యతలు అప్పగించింది. దాంతో, ఈ లెజెండరీ క్రికెటర్ గ్రెగ్ షిప్పెర్డ్ స్థానాన్ని భర్తీ చేయనున్నాడు. 'కోచ్‌గా పాంటింగ్ నియామకం అమెరికా క్రికెట్‌లో ఇదొక గొప్ప అడుగు' అంటూ మంగళవారం వాషింగ్టన్ ఫ్రీడమ్ మేనేజ్‌మెంట్ ఒక ప్రకటన విడుదల చేసింది.'వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు హెడ్‌కోచ్‌గా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉంది. అమెరికాలో క్రికెట్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. వాషింగ్టన్ ఫ్రాంఛైజీతో కలిసి పనిచేసేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని పాంటింగ్ వెల్లడించాడు. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా ఉన్న పాంటింగ్ వాషింగ్టన్ జట్టుకు సేవలందించనున్నాడు.ఈ ఏడాది పొట్టి ప్రపంచకప్ ముగిసిన నాలుగు రోజులకే మేజర్ క్రికెట్ లీగ్ రెండో సీజన్ షురూ కానుంది. నిరుడు జరిగిన ఎంఎల్‌సీ తొలి సీజన్‌లో వాషింగట్టన్ జట్టు మూడో స్థానంతో సరిపెట్టుకుంది. ఈసారి ట్రోఫీపై కన్నేసిన ఆ జట్టు కోచ్‌గా అనుభవజ్ఞుడైన పాంటింగ్‌తో ఒప్పందం చేసుకుంది. ఐపీఎల్ 14వ సీజన్‌లో ఢిల్లీని ఫైనల్‌కు చేర్చిన పాంటింగ్



తమ జట్టు రాత కూడా మారుస్తాడని వాషింగ్టన్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది.ప్రపంచంలోని గొప్ప కెప్టెన్లలో ఒకడైన పాంటింగ్ ఆస్ట్రేలియాను తిరుగులేని శక్తిగా నిలిపాడు. అతడి సారథ్యంలో కంగరూ జట్టు ఐసీసీ ట్రోఫీల్లో చాంపియన్‌గా అవతరించింది. కెప్టెన్‌గా, ఆటగాడిగా తన ముద్ర వేసిన పాంటింగ్ 2003, 2007లో ఆసీస్‌కు వన్డే వరల్డ్ కప్ ట్రోఫీ అందించా. అంతేకాదు 2006, 2009లో ఆసీస్ చాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.